నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
17 డిసెంబర్
2023
పేజీలు 8
పల్నాడు జిల్లా


# టెన్షన్..టెన్షన్..

- 100 రోజుల్లో ఎన్నికలు
- టిక్కెట్ కోసం ప్రయత్నాలు
- టిడిపి అధినేత వ్యాఖ్యలతో నేతల్లో గుబులు
- వైసిపి అధినేత సామాజిక కూర్పుతో నేతల్లో అలజడి
- నియోజకవర్గంలో స్వపార్టీ నేతల చర్యలతో అంతర్మధనం
- కాలంను అంచనా వేస్తున్న వామపక్షాలు,కాంగ్రెస్,బిజేపి
- టిడిపి కార్యాక్రమాలలో పాలుపంచుకుంటోన్న జనసేన
- పల్నాడు హాట్..హాట్ గా రాజకీయం

<u>నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా</u>

పల్నాడు రాజకీయం హాట్ గా మారుతోంది. ప్రధాన పార్టీ అధినేతల వ్యూహా, ప్రతివ్యూహాలతో నేతల్లో గుబులు రేగుతోంది.అధికార వైసిపి సిటింగుల స్థానాలు మార్చుతోన్న నేపధ్యంలో సిటింగ్ ఎమ్మెల్మేలో టెన్షన్ మొదలైయింది. ఇప్పటికే గుఒస్త్రంటూరు ప్రకాశం జిల్లాకు సంబంధించి 11 స్థానాలలో స్థాన చలనం చేసిన వైసిపి మరి కొన్నింటిని మార్చేందుకు సిద్ధమవుతోంది.దీంతో పార్టీ ఎమ్మెల్యేలలో ద్వతీయశ్రేణి నేతలలో గుబులు పుడుతోంది. చిలకలూరి పేటను మార్చిన వైసిపి పల్నాడు జిలాల్లఓ మరో మూడింటిని మార్యే అవాకశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం అందులోంది. దీంతో సిటింగులసీట్ల విషయంలో ఎమ్మెల్యేలు కంగారు పడుతున్నారు.ముఖ్యంగా నర్సరావుపేట విషయంలో అనేక పుకార్లు వెల్లడవుతోన్న క్రమంలో ఎవరో గిట్టని వారు అనేక ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని ఎమ్మెలే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెపుతున్నారు. ఇదిలావుండగా, పల్నాడు జిల్లాలో మరో రెండు నియోజకవర్గాలు మారే అవకాశం ఉన్నట్లు పుకార్లు రేగుతున్నాయి. ఎవరికి వారు మాకు డోకా లేదని చెపుతున్నా ఎక్కడో గుబులు మాత్రం పుడుతోంది.ఇక టిడిపి విషయానికి వస్తే, ఉమ్మడి గుంటూరు జిల్లాను ప్రాతి పదికగా చేసుకుని అధినేత చంద్రబాబు నిర్నక్ష్మీఆలు తీసుకుంటున్నట్లుగా తెలుసోంది. ఈనేపథ్యంలో పల్నాడు జిల్లాలో పెన వేసుకున్న అనేక అంశాలు కొందరికి సీటు లేకుండా చేయవచ్చన్న భావన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సీనియర్ల విషయంలో అదినేత యోచన చేస్తుఎన్నట్లు సమాచారం అందులోంది. ఇందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఉన్న సీనియర్ల పరిగణలోకి తీసుకుని వచ్చే సర్వేల ఆధారంగా గెలుపు గుర్రాలకే అవకాశం కల్పిస్తానని అధినేత చంద్రబాబు స్పష్టం చేయడంతో టిడిపి నేతల్లో టెన్షన్ నెలకొంటోంది. అదే విధంగా నర్సరావేపేట పార్లమెంట్కేఅఉ ఎవరిని రంగంలోకి దించుతున్నారన్న విషయంలో టిడిపి ఇంకా తర్జన భర్జలు పడుతోంది. గతంలో బిసి నేత పుట్టా సుధాకర యాదవ్ తనయుడు పుట్టా మహేష్ యాదవ్‌ను రంగంలోకి దించితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనన్న అంచనాలు వేశారు. అయితే వైసిపి తరుపున లావు కృదేవరాయలు అయితే ఎవరు వేసినా కష్టమేనన్న వాదన కూడా వినిపిస్తోంది.ప్రస్తుత ఎంపి కృష్ణదేవరాయలు సౌమ్యుడు, మంచి భావాలు ఉన్న రాజకీయ నేత. ఇప్పటి వరకు నర్సరావుపేట పార్లీమెంటు పరిధిలో ఎవ్వరు చేయని పనులు కృష్ణదేవరాయలు చేశారు. ఎక్కడ చూసిన ఆయన పట్ల సానుకూల పవనాలు ఉన్నాయి. దీంతో ఎవరు ఆయనకు ఢీకొనాలన్నా యోచించాల్సి వస్తుందన్న భావన వ్యక్తమవుతోంది.జిల్లాలో మారుతాయని ప్రచారంలో ఉన్న నియోజకవర్గఆలను పరిశీలిస్తే పెదకూపాడు, నర్సరావుపేటతో పాటుగా మరో రెండు నియోజకవర్గఆలు ఉన్నట్లు తెలుసోంది. అయితే పల్నాడు జిల్లాకు చెందిన ఓ నాయకున్ని గుంటూరు ఎంపిగా చేయమన్నట్లు అధినేత సూచించినట్లు సమాచారం అందుతోంది. అయితే తాను అసెంబ్లీకే పోటీ చేస్తానని సదరు నేత చంద్రబాబుతో అన్నట్లు తెలుస్తోంది.అనేక రాజకీయ సమీకరణాలతో వైసిపి దూకుడుగా వెళుతోన్న నేపథ్యంలో టిడిపి కూడా తన స్టాటజీని మార్చితే తమ పరిస్థితి ఏమిటన్న టెన్షన్ నేతలలో వ్యక్తమవుతోంది. ఇదిలావుండగా, జనసేన,టిడిపి పొత్తు లో భాగంగా టిడిపి కార్యక్రమాలలో బాగం పంచుకుంటోంది. ఇదిలావుండగా, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా నర్సరావుపేట సీటును ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణాలో జనసేన ప్రభావాన్ని చూసిన టిడిపి అందుకు అనుగుణంగా జనసేనతో ఉంటున్నట్లు తెలుసోంది.

మిగతా 3వ పేజీలో





## అహంకారం నెత్తికెక్కితే..
# ప్రజలే బుద్ధి చెబుతారు

- డబ్బు శాశ్వతం కాదు..డబ్బుతో కాల్చరు
- ఇది మంచి పద్దతి కాదని చెపుతున్నా
- పార్టీ కోసం త్యాగం చేసిన కార్యకర్తలు నేడెక్కడా..
- క్షేత్ర స్థాయిలో బడుగులకు ఇబ్బందులున్నాయి
- గ్రామ స్థాయిలో బాధలు చూసి బాధతో చెపుతున్నా
- నా ఊపిరి ఉన్నంత వరకు బడుగులను మర్చిపోను
- హక్కులను కాపాడుకోవడానికే బడుగుల ఐక్య వేధిక లక్ష్యం
- సాధికార న్యాయం కోసం టిక్కెట్ ఇస్తారనిఆశిస్తున్నా
- బడువర్గాల ఐక్య సదస్సులో ఎమ్మెల్సీ జంగా





<u>నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు,మాచవరం</u>

ప్రజాసేవలో డబ్బే లక్ష్యంగా పని చేయకూడదు.. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకుడినే ప్రజలు ఆరాదిస్తారన్న సత్యాన్ని నేటి నేతలు మర్చిపోతున్నారు. డబ్బు, అధికారం ఉంది కదా అని అహంకారంతో విర్రవీగితే అధికారం కట్టబెట్టిన ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని వైసిపి బీసీ అధ్యయన కమిటీ ఛైర్మన్, వైసిపి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి విఫ్,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు.పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనారిటి ఐక్య వేధిక ఆద్వర్యంలో శనివారం గురజాల నియోజవకర్గంలోని మాచవరంలో

మిగతా 3వ పేజీలో

# పొంచి ఉన్న మరో తుపాన్

<u>నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు</u>

ఆంధ్రప్రదేశ్‌కు మరో తుఫాన్ ముప్పు పొంచివుందని వాతావరణశాఖ వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు తెలిపింది. దీనివల్ల సముద్రం నుంచి తమిళనాడుతోపాటు పరిసర ప్రాంతాలపైకి తూర్పు గాలులు తో ఈ ప్రభావంతో దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో చెదురుమదురుగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాలో మాత్రం పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణశాఖ అంచనా ప్రకారం బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, శ్రీసత్యసాయి, తిరుపతి, కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు కురుస్తాయి. రాష్ట్రంపైకి వీస్తున్న పొడిగాలులతో కోస్తా, రాయలసీమల్లో ఏజెన్సీ ప్రాంతం.. శివారు ప్రాంతాల్లో చలి గజగజలాడిస్తోంది. రాత్రి ఉష్ణోగ్రతలు

మిగతా 3వ పేజీలో

## విద్యార్థినులకు స్పోర్ట్స్ డ్రస్ లు అందజేత



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి కే.జీ.బీ.వీ విద్యాలయం నందు పట్టణానికి చెందిన ఎస్.సి.ఎం. సుభాని( హిందీ పండిట్), తన శిష్య సమానమైన కోట వెంకటేశ్వర్లు (జాయింట్ సెక్రటరీ,ఏ.పీ సెక్రటేరియెట్ ) ఆర్థిక సహాయ, సహకారములతో విద్యార్థినులకు స్పోర్ట్స్ డ్రస్ లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం. ప్రసన్నరాణి మాట్లాడుతూ... కోట వెంకటేశ్వర్లుని మా స్కూలుకు తీసుకువచ్చి మా విద్యార్థినులకు సహాయం చేసినందుకు సుభానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాక సుభాని తన భార్య జ్ఞాపకార్థం ఎవరి సహాయ, సహకారాలు ఆశించకుండా ఎన్నో కె.జీ.బీ.వీ విద్యాలయాలకు భౌతిక వనరులు డొనేట్ చేస్తూ పాఠశాల విద్యార్థుల అభివృద్ధి తన బాధ్యతగా ముందుకు వెళ్తున్న సుభానిని అభినందిస్తున్నామని, విద్యార్థుల అవసరార్థాలు గమనించి ముందుకు వెళ్తున్న సుభాని ఇంకా భవిష్యత్తులో ఇలాంటి సహకారాలు అందిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వావిలాల ఇండోర్ స్టేడియంలో.... బ్యాట్మెంటన్ పవర్ గేమ్ టోర్నమెంట్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం, వావిలాల ఇండోర్ స్టేడియంలో బ్యాట్మెంటన్ పవర్ గేమ్ టోర్నమెంట్ ను పట్టణ సీఐ ప్రభాకర్ రావు ప్రారంభించారు.క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ను చేపడుతున్నామని టోర్నమెంట్ ఆర్గనైజర్ వై.రాఘవరెడ్డి తెలిపారు. ఈ ఫ్రెండ్లీ టోర్నమెంట్లో 20 జట్లు పాల్గొంటున్నాయని ఆయన చెప్పారు. విజేతలకు బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, చందు, రవి, సుబ్బయ్య, బాబావలి, మధు, వెంకట్, తిరుపతిరావు, శ్రీ హర్షిత రియల్ ఎస్టేట్ కిరణ్, జగదీష్, స్వతంత్ర లాబ్ బాషా పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి రైతుబంధు కింద ఆర్థిక సాయం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : క్రోసూరు మండలం పెరికపాడు గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతు ఆవుల వెంకట్రావు కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ 7 లక్షల రూపాయ చెక్కును ఈరోజు అతని భార్య ఆవుల మల్లేశ్వరి కి పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అందజేశారు. మరణించిన నాలుగు నెలలకే ఆర్థిక సహాయాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి



గురజాల, మేజర్ న్యూస్ : గురజాల ప్రాజెక్టు పరిధిలో ఐదవ రోజు సమ్మె శిబిరంలో అంగన్వాడి వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు .సమ్మె శిబిరంలో నిన్న అకాల మరణం చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ గారికి అంగన్వాడి వర్కర్స్ శ్రద్ధాంజలి ఘటించారు .అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు దేవ కుమారి మాట్లాడుతూ రేపు అనగా ఆదివారం అంగన్వాడీలు తమ సెంటర్ పరిధిలో పిల్లలు , లబ్ధిదారులతోటి నిరసన తెలియజేయాలని ,అదేవిధంగా సోమవారం గురజాల ఆర్డీవో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలు ప్రాజెక్టులోనే ఆయాలు ,టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సమ్మె శిబిరంలో అంగన్వాడి వర్కర్స్ రత్నం, రాధా, సుమతి, సంతోషం, షేక్ సైదాబీ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ల సమ్మె కొనసాగింపు



నరసరావుపేట, మేజర్‌న్యూస్:ఎన్ని నిర్బంధాలు సృష్టించిన సమ్మె ఆగదని యూనియన్ నాయకులు అన్నారు. 5వ రోజు నుంచి సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు ప్రభుత్వం తోటి చర్చలు జరిపిన విఫలమైనవి ప్రధానమైన అంశాలు చర్చకు రానివ్వకుండా ఉత్తిత్త అంశాలపై చర్చి జరిపి సమ్మెను విరమించుకోండి అని చెప్పి విజ్ఞప్తి చేయటం జరిగిందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కాదు కనీస వేతనం 26 వేల రూపాయలు గ్రాడ్యుటి 5 లక్షలు ప్రధానంగా ఇవ్వాలని ఏఐటియుసి గా డిమాండ్ చేశారు ఎన్ని ఇబ్బందులు వచ్చినా రాజకీయ వేధింపులు కలెక్టర్ల తోటి సచివాలయం సిబ్బందిని మా యొక్క విధులలో చేయించే విధంగా వారిని పురుగుతున్నారు గతంలో ఈ సమస్య మీద మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గుర్రాలతో తొక్కించుకొని నాటి దెబ్బలు తిని అరెస్టులు పాలనప్పటికీ తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడిన విషయం సుపరిచితమే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి 12వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్వాడీలదిక సమ్మె వారిని చర్చలకు పిలిస్తే వారి యొక్క డిమాండ్లను అంగీకరించి సహకరించవలసిందిగా కాసా రాంబాబు డిమాండ్ చేశారు ఈ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జే ఫ్లోరెన్స్, శోభ రాణి, విజయ్ కుమారి విజయలక్ష్మి సిఐటియు జిల్లా కార్యదర్శి డి శివకుమారి నాయకులు మెటల్డా నిర్మల మాధవి ఇందిరా భాగ్యలక్ష్మి ఆదిలక్ష్మి కవిత, ఏ ఐ టి యు సిఅధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య వైదన వెంకట్ జమ్ముల వెంకటేశులు దాసరి వరహాలుఎస్కే చిన్నాసైదా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ నిరసనకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ పట్టణంలో ఎన్నార్టీ సెంటర్ లో అంగనవాడి కార్యకర్తలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ అంగన్ వాడి అక్కా చెల్లెళ్లకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతలుగా మిగిలాయని అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడి లందరికీ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని కోరారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, అచ్చుకొల బ్రహ్మస్వాములు చిలకలూరిపేట మండల అధ్యక్షులు పటాన్ ఖాదర్ బాషా, నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, కరిముల్లా, సూర్య, మస్తాన్, సాయి, వెంకటేష్ వీర మహిళలు పెద్దింటి సుమలత, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన టిడిపి, జనసేన పార్టీ నాయకులు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం మాచర్ల పట్టణంలో కొనసాగింది. తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు అంగన్వాడీలను కలసి సమ్మెకు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మండల అధ్యక్షులు నేరేటి వీరస్వామి యాదవ్, పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి, రామాంజనేయులు మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో దశాబ్దాల కాలంగా మాత, శిశు సంక్షేమ శాఖలో పని చేస్తున్న అంగన్ వాడీల సమస్యలు పరిష్కారం చేయటానికి ప్రభుత్వం కాలయాపన చేయటం న్యాయం కాదన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని, పరిష్కారం అయ్యే వరకు వారి పోరాటం ఆగదని వారి పోరాటానికి తెలుగుదేశం జనసేన పార్టీల సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కారం చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కాకర్ల పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మి, శివపార్వతీ, బివిభాయ్, తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు బండ్ల శ్రీను. మంజుల అంజి. మంజుల వెంకటేశ్వర్లు నాగూర్ భాష. . మాచర్ల బాబు. భవాని శంకర్, చల్లా హరిబాబు, మాచర్ల జకరయ్య. షేక్. మదీన్, పట్టణ నాయకులు ప్రసాద్, కోమెర. లాల్ కృష్ణ,, జ్యోతి అంజి. దొడ్డ చంద్రశేఖర్. ఎస్.కె జానీ. లక్ష్మణ్, శ్రీహరి, కొమెర శీను, బత్తుల చిన్నబ్బాయి. నిమ్మల శ్రీనివాసరావు. మాచర్ల మండల అధ్యక్షులు సాంబశివ రావు,వెల్దుర్తి అధ్యక్షులు మల్లయ్య, కారంపూడి అధ్యక్షులు కృష్ణ బాబు, దుర్గి అధ్యక్షులు శ్రీనివాసరావు, రెంటచింతల అధ్యక్షులు మంగమ్మ. పద్మక్క. లక్ష్మి చల్ల నాగమణి. నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు యూత్ కాంగ్రెస్ మద్దతు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : అమరావతి మండల కేంద్రంలోని రెవెన్యూ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి వారి కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని అంగన్వాడీలు చేస్తున్న డిమాండ్ న్యాయమైనదని అన్నారు. వారి సమస్యలను నెరవేర్చక పోగా ప్రభుత్వ వైఖరి రెచ్చగొట్టేలా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టటాన్ని గోపి ఖండించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల కాంగ్రెస్ నాయకులు షేక్ జానీ యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరావు గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలను నెరవేర్చాలి: బొర్రా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. తాలూకా సెంటర్లో ధర్నా చేస్తున్న అంగన్వాడీలకు బొర్రా మద్దతు తెలిపారు. నేను ఒక పారిశ్రామికవేత్తగా ఉన్నాను... నా దగ్గర పనిచేసే కార్మికులకు కూడా సమస్యలు ఉన్నాయి. వారి కష్టాలు వారి సమస్యలు నాకు తెలుసు కాబట్టి వారి తరుపున చెప్పడానికి ఇక్కడికి వచ్చానన్నారు. సమాజానికి ఎన్నో విధాలుగా అంగనవాడి టీచర్లు ఉపయోగపడుతున్నారు. జీతం పెంచమని అడిగితే, ప్రభుత్వం మీకు ఒళ్ళు బలిసిందా. అహంకారం ఎక్కిందా... అని మాట్లాడుతున్నారు. వారు మాత్రం లక్షలకు లక్షలు దోచుకుంటున్నారు. మహిళలను దృష్టిలో పెట్టుకొని వారు అడిగే న్యాయమైన కోరికలను నెరవేర్చాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నాయకులు గట్టు శ్రీదేవి, చిలక పూర్ణ, చిలక సత్యం, ఖాసీం పాల్గొన్నారు.

## బిజెపి పల్నాడు జిల్లా ఉద్యమ కమిటీ చైర్మన్‌గా అంబటి నవ కుమార్



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** బిజెపి పల్నాడు జిల్లా ఉద్యమ కమిటీ చైర్మన్గా బిజెపి గురజాల నియోజకవర్గ కన్వీనర్ అంబటి నవ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా కన్వీనర్ ఆలోకం సుధాకర్ బాబు శనివారం నియామక పత్రం అందజేశారు. అధికార పార్టీ వైసీపీ చేస్తున్న వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడేందుకు బీజేపీ పల్నాడు జిల్లా ఉద్యమ కమీటి ని రూపొందించింది. కమిటీ సభ్యులుగా దడ పుల్లయ్య, నేరెళ్ల హనుమంతరావు నియమితులయ్యారు.

## ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నాం

షరీఫ్, నసీర్ మొహమ్మద్



**గుంటూరు, మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 3వ డివిజన్ బాలాజీ నగర్ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే పథకాల గురించి పాంప్లెంట్లు పంచుతూ వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్, మాజీ మండలపరిషత్ చైర్మన్ %వీణ% షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి రాజా మాస్టర్. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి పరిపాలన చేయడం చేతకాదని దాచుకోవడం దోచుకోవడమే లక్ష్యంగా ప్రజలపై పన్నుల బారాలు మోపుతూ వారి జీవన విధానాలను దెబ్బతీస్తున్నాడని ప్రజలందరూ జగన్ రెడ్డిని ఇంటికి పంపడానికి ఎన్నికలు కోసం ఎదురు చూస్తున్నారని ప్రజలని చైతన్య పరచడానికి టిడిపి జనసేన కలిసి నిత్యం ప్రజల్లోనే ఉంటామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బట్టా రాజా, యల్లవుల అశోక్ తిరుమల రాజు, కాంతారావు, సుబ్బారావు, శ్రీను నాయక్, పోతురాజు సమత, రహమునిస రబ్బానీ, జబి, జమీర్, అన్వర్, జనసేన నాయకులు: మాదాసు శేఖర్, యడ్ల నాగ మల్లి, జడ సురేష్, మాధవ సాంబ, శీలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్షన్..టెన్షన్..

(మొదటి పేజీ తరువాయి)

గతంలో నర్సరావుపేట, సత్తెనపల్లి టిక్కెట్ ఆశించిన జనసేన ఇప్పుడు తెనాలి వరకే పరిమితం అయినట్లు తెలుస్తోంది.ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే, ఆపార్టీ సీరియస్ గా పోటీ చేస్తుందా..లేదా అన్న కోణంలో ప్రచారం జరుగతోంది. అక్కడక్కడ ఉన్న కేడర్‌ను మళ్ళీ సమీకరించుకని ముందుకు సాగాలని భావిస్తున్నారు.ఒకప్పుడు వామపక్షాలు ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరశించే వామపక్షాలు ఇప్పుడు ఆ ఊసే కనిపించడంలేదన్న వాదన ఉంది. కేవలం ఉనికి కోసం ఆరాట పడుతన్నాయన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.కాలాన్ని బేరీజు వేసుకుంటూ ఎవరి పక్షానా ఉంటోలో అప్పుడు నిర్నక్ష్మీఇంచుకుంటున్నఆరు. ఒకప్పుడు పల్నాడులో చక్రం తిప్పిన వాపపక్షాలు ఇప్పుడు టిడిపి పంచన చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రధాన పార్టీలైనా వైసిపి,టిడిపిలలో జరుగతోన్న పరిణామాలతో నేతల్లో టెన్షన్..టెన్షన్‌గా ఉంది.

## పొంచి ఉన్న మరో తుపాన్

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి నుంచి రెండు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. మరోవైపు ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాన్ని చలి పంజా విసిరింది. పాడేరు, చింతపల్లి, అరకు ప్రాంతాల్లో రాత్రి నుంచి ఉదయం వరకు పొగ మంచు కమ్మేస్తోంది. తుఫాన్ తర్వాత ఈ తరహా వాతావరణం రోజురోజుకు పెరుగుతుంది. అలాగే ఈ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కూడా పడిపోతున్నాయి. చల్లటి గాలులకు పొగమంచు తోడవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మిచౌంగ్ తుఫానుతో చేతికందాల్సిన పంట నీటిపాలవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు.

# చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్





**మాచర్ల, మేజర్ న్యూస్:** బంగారు నగలు చోరీ కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు గురజాల డిఎస్పి ఏ. పల్లపురాజు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ రాత్రి పట్నంలోని బస్టాండ్ వెనుక తాళం వేసి ఉన్న రావి జనార్ధన్ గృహంలో చోరీ జరిగింది. ఈ ఘటనలో తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామానికి చెందిన ముద్దాయి కందుల సత్యనారాయణను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితులు రావి జనార్ధన్ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ముద్దాయి సత్యనారాయణపై ఇప్పటివరకు 50కు పైగా కేసులు ఉన్నాయని, ముద్దాయి పల్నాడు జిల్లాలోని మాచర్ల వినుకొండ ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతాలలో తెలిపారు.

### 15 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం

తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించి దొంగతనానికి పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముద్దాయి సత్యనారాయణ ను పట్టణ సీఐ పీ శరత్ బాబు శనివారం గుంటూరు రోడ్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటో దిగి అనుమానస్పదంగా పరిగెత్తుండడంతో పట్టుకొని విచారించి అతని వద్దనున్న మాచర్ల, వినుకొండ, మార్కాపురం ప్రాంతాలలో చోరీకి గురైన రూ15 లక్షల విలువచేసే బంగారు నగలు, వెండి వస్తువులు,వంట సామాన్లను, దొంగతనానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీ కేసు విచారణలో పాల్గొని కేసును చేధించిన మాచర్ల పట్టణ సీఐ శరత్ బాబును, ఎస్ఐలు సౌందర్య రాజన్, అరుణ,సిబ్బందిని డిఎస్పి పల్లపురాజు అభినందించారు.

**లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ను సద్వినియోగం చేసుకోండి:డీఎస్పీ పల్లపురాజు**

ఇళ్ళకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ అందిస్తున్న లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గురజాల డిఎస్పి ఎ.పల్లపరాజు తెలిపారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ పనులపై ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ప్రజలు ముందుగా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, తద్వారా పోలీస్ వారు ఆ ఇళ్లలో సీసీ కెమెరాలు అమర్చి నిగా ఉంచుతారన్నారు. ఈ సమయంలో సిఐ పి శరత్ బాబు,ఎస్ఐలు సౌందర్య రాజన్,కే అరుణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహంకారం నెత్తికెక్కితే.. ప్రజలే బుద్ధి చెబుతారు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన బలహీన వర్గాల ఐక్య సదస్సులో జంగా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభకు బడగు వార్గాల ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి షేక్ షరీఫ్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ జంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏం జరుగతోంది.. అనే అంశంపై ఇటీవల నియోజకవర్గంలో వస్తృతంగా పర్యటనలు చేశానన్నారు. ఎక్కడ చూసిన క్షత్ర స్థాయిలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనేక గ్రామాలలో ఎస్సీ,ఎస్టీ.బిసీ మైనారిటీ వర్గాలు ఇబ్బందులు పడుతున్నా యన్నారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడిన అనేక మంది ఇప్పుడు పార్టీకి దూరంగా ఉండటం బాధ వేసిందన్నారు. ఎక్కడు లోపముంది.. నాడు పార్టీ కోసం నిరంతరం కష్టపడిన అనేక మంది పార్టీ దూరంగా ఉండటం.. కొత్తగా వచ్చివ వారికి అనేక అవకాశాలు కల్పించడంచర్యలు గమనించా నన్నారు. కొందరు డబ్బే ప్రధానంగా పనిచేస్తున్నా రన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వారినికాదని ఎవరో కొందరిని అడ్డుపెట్టుకుని బడుగు వర్గాల ప్రజా ప్రతినిధులకు కూడా అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. 4మెన్ కమిటీ ఏం చెపితే అదిచేయటం మిగిలిన వారిని పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు.పార్టీ నన్ను ఆదేశించన నేపధ్యంలో వెంటనే నియోజకవర్గంను వదిలటం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో బడుగులను విస్మరిస్తున్నా నేపథ్యంలో వారిని కాపాడు కోవడానికి తాను రంగంలోకి దిగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే నేపథ్యంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. మొట్టమొదటి సారిగా పల్నాడు ప్రజలు కీష్ణానీరును ఆశ్వాదింపచేసిన ఘనత తనకే దక్కఇందన్నారు. పల్నాడు పజ్రలను అమితంగా ప్రేమించే నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు.పల్నాడు ప్రజలకు కృష్ణానీటిని తాగే అవకాశం కల్పించాలని కోరిన వెంటనే పొందులగుల నుంచి దాచేపల్లి వరకు మంచినీటా పైపులైన్ ద్వఆర దాచేపల్లికి నీరు ఇవ్వటం జరిగిందన్నారు. పిడుగురాళ్ళ కొసం గోవిందాపురం నుంచి, గురజాలకు బుగ్గవాగు దగ్గర ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనేక అభివృద్ధి కార్యక్రమాలు 1999,2004లో చేయటం జరిగిందన్నారు. నియోజకవర్గం గమనించిన నేపథ్యంలో మళ్ళీ గంతురజాల నియోజకవర్గం నుంచి పోటీచేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురజాల టిక్కెట్ నాకు ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. నాకు అన్నీ విధాల సహాయ సహారాలు ఇస్తున్నా ఎస్సీ,ఎస్టీ,బిసీ, మైనార్టీ వర్గాల ప్రజలను నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు వారిని గెండెల్లో పెట్టి చూసుకుంటానని తెలిపారు.సభకు హారజైన పలువురు ప్రజా సంఘాల నాయకులు, వివిధ సహాజాజిరయక వర్గఆలకు చెందిన నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కివడానికి అనేక విధాలుగా కష్ట పడ్డిమన్నారు. అలాంటి వారికి ప్రాధాన్యత కల్పించకుండా కేవలం నటుగురు పెతందార్లకు నియోజవకర్గంను కట్టబెట్టారని ఆరోపించారు. బలహీల వర్గాల వారి బాదలు పబలహీన వర్గాల నేతలకే తెలెస్తుందన్నారు. అలాంటి నేపధ్యం ఉన్న జంగా కృష్ణమూర్తికి 2024 ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తే అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. లేని పక్షంలో పార్టీ ఇబ్బందులు ఎదుర్కొనక తప్పద న్నారు. ఈవిషయం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని కలిసి మా బాదలు విన్నవించు కుంటామని చెప్పారు.

**హక్కుల సాధన కోసమే బలహీన వర్గాల ఐక్య వేధిక లక్ష్యం:**

ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనారిటీ వర్గాల హక్కుల సాధనకోసమే బలహీన వర్గాల ఐక్య వేధికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది ఏ పార్టీకి సంబంధించినది కాదన్నారు. ప్రతి ఒక్కరు తమ హక్కుల సాధన కోసం పరితపిస్తున్నారన్నారు. 1999 ముందు అనేక మంది బడుగు వార్గాలు ఇబ్బందులు పడ్డారన్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు.అనేక సమస్యలు ఉన్నప్పటికీ వేరేకరిని అశ్రీనశయించే పరిస్థితి ఉండేదన్నారు. ఈ క్రమంలో అందరీకి అండదండలు ఉండేందుకు ముందుకు వచ్చానన్నారు.

**కొండమోడు నుంచి మాచవరం వరకు భారీ ర్యాలీ:**

బలహీన వర్గాల ఐక్య సదస్సుకు కోసం పిడుగురాళ్ళ కొండమోడు నుంచి మాచవరం సభాస్థలి వరకు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. జై జంగా..జై జగన్ నినాదాలతో సుమారు వంద వాహనాలతో భారీ ర్యాలీ చేశారు. సుమారు రెండు వేల మందికి పైగా ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.



# రక్తదానం ... ప్రాణదానం

- క్షతగాత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రక్తదానం
- వై లిఎస్ ఆర్ సి పి , రెడ్ క్రాస్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ.
- ఈ లినెల 21 న మెగా రక్తదాన శిబిరం
- మంత్రి అంబటి ఆధ్వర్యంలో వరుసగా ఐదవ ఏడాది నిర్వహణ
- శిబిరం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ : అమ్మ జన్మనిస్తుంది. రక్తదానం పునర్జన్మ నిస్తుంది. క్షతగాత్రుల జీవితాల్లో రక్తదానం వెలుగులునింపుతోందిలి . అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతోంది . సకాలంలో రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారు. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతోంది. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చు. మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం. ఈ అవసరతలు గుర్తించిన రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు డిసెంబర్ 21 వ తేదీన యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్, వై ఎస్ ఆర్ సి పి ల సంయుక్త ఆధ్వర్యంలో రక్త దాతలను ప్రోత్సహించి రక్త విధులను మెరుగుపరుస్తున్నారు.

**రక్తదానం హానికరం కాదు..**

రక్తదానంతో జీవితంలో ఇబ్బందులొస్తాయని చాలామంది భయపడతారు. వాస్తవానికి రక్తం ఇవ్వడం వల్ల సదరు వ్యక్తికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవు. రక్తదానం చేసిన తరువాత ఆరు నుంచి పన్నెండు వారాలలోపు వ్యక్తికి పూర్తిస్థాయిలో కొత్త రక్తం తయారవుతుంది. ఎలాంటి రక్తహీనత సమస్యలు తలెత్తవు. బాఒక యూనిట్ రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. రక్తం, ఎర్ర రక్త కణాలు, ప్లాస్మా ఇలా మూడు భాగాలుగా వేరుచేసి బాధితులకు ఉపయోగిస్తారు.

**రక్తదానంతో కలిగే ప్రయోజనాలు..**

**గుండె ఆరోగ్యం :** రక్తదానం వల్ల రక్తంలోని ఐరన్ స్థాయి అదుపులో ఉంటుంది. ఫలితంగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని వైద్యులు వివారిస్తున్నారు.

లికాలేయం పనితీరు :లి రక్తదానం చేయడం వలన ఐరన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తంలో ఐరన్ సమాన స్థాయిలో ఉండడం వల్ల కాలేయం, ప్యాంక్రియాస్ దెబ్బతినే ప్రమాదం తగ్గుతుంది.

**కొత్త రక్త కణాల ఉత్పత్తి:** రక్తదానం చేయడం వల్ల.. కొత్త రక్త కణాల ఉత్పత్తి జరుగుతుంది. కొత్త రక్తం పుడుతుంది. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో రక్త కణాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.

**కేలరీల నియంత్రణ:** అర లీటరు రక్తదానం చేయడం ద్వారా దాదాపు 650 కేలరీలు తగ్గుతాయని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధనలు చెబుతున్నాయి. బరువు ఎక్కువగా ఉన్నవారు రక్తదానం చేయడం వల్ల త్వరగా బరువును కోల్పోయి సాధారణస్థితికి వస్తారని కూడా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లిక్యాన్సర్ ముప్పు తక్కువ:లి రక్తదానం చేయడం వల్ల.. పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, ఊపిరితిత్తులు క్యాన్సర్‌తో బాధపడే అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఎవరు రక్తదానం చేయొచ్చు**

18 నుంచి 60 ఏళ్ల లోపు వయస్సు, వ్యక్తి సగటు 45 కిలోల బరువు ఉండి, 12.5 గ్రా. హిమోగ్లోబిన్ కంటే ఎక్కువ ఉన్న వారెవరైనా రక్తదానం చేయవచ్చని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్–బి, సీ, మలేరియా, క్యాన్సర్ హైబీపీ, క్షయ, మూర్ఛ, కరోనా పాజిటివ్ ఉన్న వారు రక్తదానం చేయొద్దు. పురుషులు ప్రతీ మూడు నెలలకు, మహిళలు ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు.

**గత నాలుగేళ్లుగా రక్త దానం**



గత నాలుగు సంవత్సరాలుగా మంత్రి జగన్మోహన ఎవరు రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్నాను. నాతో పాటు కొంతమందిని కూడా రక్తదానానికి ప్రోత్స హిస్తున్నాను. తద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణాపాయం నుంచి ముప్పు తప్పించేందుకు నా వంతు సాయం అందించిన ందుకు ఎంతో సంతోషంగా ఉంది.

**– కొణతం స్వాతి, జె సి ఎస్ పట్టణ ఇంచార్జ్.**

## శిబిరం నిర్వహణపై సమీక్ష నిర్వహించిన మంత్రి అంబటి

**ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెయ్యి మందికి పైగా రక్తదానం చేయించే లా లక్ష్యం నిర్దేశించుకున్నామని మంత్రి అంబటి పేర్కొన్నారు. శనివారం ఏరియా వైద్యశాలలో జరిగిన రక్తదాన శిబిర నిర్వహణ సమీక్ష- సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మెగా రక్తదాన శిబిరానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులు, నాయకులను మంత్రి ఆదేశించారు. మంత్రి అంబటి తో పాటు రెడ్ క్రాస్ సంస్థ గుంటూరు ఏండి డాక్టర్. వై భాస్కరరావు , డి ఎఫ్ ఒ కే జానీ రసూల్, అసిస్టెంట్ మేనేజర్ టి కిరణ్ కుమార్ , సాంకేతిక పర్యవేక్షకులు చలపతి , పల్నాడు జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, పట్టణ వైద్యులు షకీలా శ్రీధర్ రెడ్డి, వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మణరావు, ఆర్ఎంఓ డాక్టర్ శోభారాణి, కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, షేక్ కరీం తదితరులున్నారు.**

## మైనింగ్ మాఫియాపై స్పందించిన తహశీల్దార్




నరసరావుపేట, మేజర్‌న్యూస్ : రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామపరిధిలో మైనింగ్ జరపరాదని అన్నవరం గ్రామమునందు ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రవేశించిన లేదా మైనింగ్ జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని రొంపిచర్ల తహసిల్దార్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

## వైసీపీ సీనియర్ నాయకులను కలిసిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లాది శివన్నారాయణ, పంగులూరి వెంగళ రాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా, జంగా ప్రసన్న, తల తోటి రత్తయ్య తదితరులను శనివారం మల్లెల రాజేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడుకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తమ సహకారం అందివ్వనున్నట్టు హామీ ఇచ్చారు.

## దివ్యాంగుల సేవలో వరప్రసాద్




పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : దివ్యాంగులకు సేవలందించడంలో వరప్రసాద్ గొప్ప మనసు కలిగి ఉన్నాడని మండల విద్యాశాఖ అధికారి ఏ కుల ప్రసాదరావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెదకూరపాడులోని భవిత స్కూల్ దివ్యాంగ విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతను అందిస్తుందని అన్నారు. ప్రతి ఏడాది దివ్యాంగులకు సేవలందించడంలో జన సేకరణ సమితి నిర్వాహకులు ముందుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు 2 ఎంఈఓ సత్యనారాయణ జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ఐఇడి ఉపాధ్యాయులు చిలకా సుబ్బారావు, ద్రోణాదుల భారతి, షేక్ అబ్దుల్ రహీం,కొమ్ము రమాదేవి, మాజీ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ రఫీ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి దివ్యంగా చిన్నారులకు పంచిపెట్టారు. అనంతరం దివ్యాంగుల చిన్నారులతోపాటు వారి తల్లిదండ్రులకు నిర్వాహకులు భోజన వసతిని కల్పించి దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు.



## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో బాలయోగి గురుకులం పాఠశాలలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ నక్క నాగిరెడ్డి ప్రిన్సిపాల్ ఎన్ వెంకట రమణమ్మ వైస్ ప్రిన్సిపాల్ ఎం నాగేశ్వరమ్మ సర్పంచి కట్టెంపూడి ఆదిలక్ష్మి వైసిపి సీనియర్ నాయకులు సింగం శ్రీనివాస్ రెడ్డి పార్టీ అధ్యక్షులు ఎం రామకృష్ణారెడ్డి సచివాలయం కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.**

**-మేజర్‌న్యూస్, నూజెండ్ల**

## జగన్" ఆదేశిస్తే గురజాల నుండి మళ్లీ పోటీ చేయడానికి సిద్ధం

### ప్రభుత్వ విప్ "జంగా"



రాజుపాలెం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే గురజాల నియోజకవర్గం నుండి మళ్లీ పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్పు జంగా కృష్ణమూర్తి స్పష్టం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రమైన రాజుపాలెంలో వేంచేసి ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విలేకరులు అడి గిన ప్రశ్నలకు పై విధంగా సమాధానమిచ్చారు. గతాన్ని గుర్తు చేసుకుంటూ... రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరుతూ ఏ నియోజకవర్గంలో కూడా చేపట్టని పాదయాత్ర తాను చేపట్టి నిర్వహించానని, దానికి గుర్తింపుగా 2014లో తనకు గురజాల సీటు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే 2019లో సామాజిక సమీకరణాల నేపథ్యంలో తనకు సీటు దక్కలేదని, అయినా కూడా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి తనను పిలిచి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. మరల ఇప్పుడు అవకాశం ఇస్తే 2024లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో గురజాల నుండి మళ్లీ పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తన మనసులో ఉన్న మాటను వ్యక్తపరిచారు. ఏదిఏమైనా తుది నిర్ణయం జగన్‌దేనని స్పష్టం చేశారు. సాధా రణ ఎన్నికల్లో తనకు తప్పక అవకాశం ఇస్తారని, జగన్ పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, జంగా మరోసారి తన ఆశాభా వాన్ని వెలిబుచ్చారు. ఇదిలా ఉండగా ఆలయ కమిటీ సభ్యులు జంగా కృష్ణమూర్తికి సాదరంగా స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరి రామకృష్ణ, శ్రీనివా సరావు, మొర్రిబోయిన వెంకటప్పయ్య, చెవుల నాసరయ్య, శివ యాదవ్, సకినాల లింగయ్య, శ్రీనివాసమూర్తి, పోలూరి పెద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పతనం మొదలైంది: యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ డిసెంబర్ 15 ు రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలలో అరాచక పాలనను కొనసాగించిందని, ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఆ పార్టీ బలహీనపడుతూ భయాందోళన చెందుతున్నారు. గత రెండు రోజులు క్రితం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటింగ్ ఎమ్మెల్యేల స్థానాలను మార్పుచేస్తూ 12 మందిని ఇతర ప్రాంతాలకు ఇన్చార్జిలుగా నియమిం చిందన్నారు. అలాగే మునుముందు మరిన్ని మార్పులు చేర్పులు ఉంటాయని ఆపార్టీ వెల్లడించిందన్నారు. ప్రజలలో వైసీపీ పై ఉన్న వ్యతిరేకతకు ఇదే నిదర్శనం అన్నారు.కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. అలాగే వైసీపీ అండతో పేట్రేగిపోయిన అధికారులు రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. మునిగిపోయే నావ లాగా ఉన్న వైసీపీని నమ్ముకున్న అధికారులు రేపటి రోజున జైళ్ళ పాలవటం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. పిడుగురాళ్ల పట్టణంలో పీర్ల చావిడి వద్ద కొందరు స్థలాన్ని కబ్జా చేయాలని అక్కడ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా దానిని మేము తీవ్రంగా ఖండించామన్నారు. ముస్లింల మనోభావాలను గౌరవించడంతోపాటు వారికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు. సున్నితమైన అఖండించామ న్నారు. సున్నితమైన అంశాలపై దుందుడుగు ప్రవర్తన గర్హించీనమైనవి అన్నారు. పీర్లసావిడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణంకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం పెట్టడం జరిగిందని, అయితే ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పీర్ల చావిడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం తనకు తెలియదని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ పెరుగుతుందని, ప్రజలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తెలుగుదేశం, జనసేన నాయకులు కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల లో పార్టీకి ఘన విజయాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి,టీడీపీ మైనార్టీ రాష్ట్ర నాయకుడు షేక్ బాబావాలి, టీడీపీ పలనాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్,టీడీపీ పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ,టీడీపీ జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు కనిగిరి శ్రీను, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను,టీడీపీ పిడుగురాళ్ల రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'ఫారం 7 పై అధికార పార్టీ దుర్వినియోగం'



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:రానున్న సాధారణ ఎన్నికల్లో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఓట్లు తొలగింపే ధ్యేయంగా బిఎల్‌వోలతో పరిమితికి మించి ధరఖాస్తుల ను తీసుకుంటూ తహసీల్దారులు యదేచ్ఛగా అర్జిలను స్వీకరిస్తున్నారు. ప్రజా ప్రాతినిత్యం చట్టాన్ని తూట్లు పొడుస్తూ ఓటు హక్కుకి విఘాతం కలిగిస్తున్నారని, విచారణ లేకుండా ఓట్లు తొలగిస్తే రాష్ట్ర కేంద్ర ఎన్ని కల సంఘానికి ఫిర్యాదు చేస్తామని టిడిపి నాయకులు తెలిపారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తు తెలుగుదేశంపార్టీ వారిపై తీవ్రమైన నేరాలను ఆపా దిస్తూ, రౌడీ షీట్లను తెరుస్తూ ఉద్యోగ దుర్వినియోగా నికి పాల్పడుతున్నారని, ఈ విషయంపై మానవ హక్కుల సంఘానికి, హైకోర్టును ఆశ్రయిస్తామని వారు పేర్కొన్నారు. పోలీస్‌లు అధికార దుర్వినియోగం చేస్తే వారి పై చట్టాన్ని ఆశ్రయించి ప్రైవేటు కేసులు వేయగలమని హెచ్చరించారు. రాజుపాలెం సబ్ ఇన్ స్పెక్టర్ తన తీరు మార్చుకొని న్యాయం వైపు నిలబడి పార్టీలకు అతీతంగా బాధితులకు న్యాయం చేకూర్చా లని సత్తెనపల్లి తెలుగుదేశం లీగల్ సెల్ డిమాండ్ చేశారు. ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లాఅధికార ప్రతినిధి పూజల చిన్న వెంకట కోటయ్య, సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగీతారావు, అనుమోలు జయరాం, దివ్వెల శ్రీనివాస రావు, షేక్ జానీ భాజావలి పాల్గొన్నారు.

## అండర్-19 అథ్లెటిక్స్ నేషనల్ పోటీలకు వాగ్దేవి విద్యార్థులు



నరసరావుపేట మేజర్ న్యూస్: డిసెంబర్ 12 వ తేది నుండి 14 వ తేది వరకు నర్సరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరుపున వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని. ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. అండర్-19 విభాగం లో మూడవ స్థానం గుత్తికొండ మోహన్, బళ్లారి యశ్వంత్, అడపాల నాగే శ్వరరావులు ఎంపికయ్యారు. డిసెంబర్ 26 నుండి మహారాష్ట్ర లో జరగబోవు నేషనల్ మీట్‌కి ఆంధ్రప్రదేశ్ టీమ్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల సెక్రటరి & కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం క్రిష్టారావు పి.వి అచ్యుతరావు ఫిజికల్ డైరెక్టర్ రాయల అంజనేయులు, అధ్యాపకులు విద్యార్థులను అభినం దించారు.

# సున్నపు క్వారీ కార్మికులకు అండగా ఉంటా:ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ : సున్నపు క్వారీ కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోగల సున్నపు క్వారీ యజమానులు, వర్కర్ల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నపు క్వారీ కార్మికులు గత కొద్ది రోజులుగా చేస్తున్న నిరసన దీక్షలు ఫలించటం సంతోషకర అన్నారు. క్వారీ యజమానులు, కార్మికులు మధ్య కూలి రేట్ల విషయంలో జరిగిన నిరసన దీక్షలో ఇరువర్గాలు చర్చించుకొని ఒక నిర్ణయానికి రావటం శు భపరిణామంఅన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్మిక పక్షపాతి అన్నారు. ప్రస్తుతం గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల ప్రభుత్వ భూములు సిబిఐ ఆధ్వర్యంలో ఎంక్వయిరీలో ఉన్నాయి అన్నారు. అయితే త్వరలో ఎంక్వైరీ పూర్తవుతుందని కార్మికుల సంఘాల పేరుతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూములను కార్మికులకే చెందాలని పలు జీవోలను తీసుకొని రావటం జరిగింది అన్నారు. దీనిలో భాగంగానే పిడుగురాళ్లలో సున్నపు క్వారీ భూములను ఆయా కార్మిక సంఘాలకు దక్కే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కార్మికులలో అధిక శాతం వడియరాజులే ఉంటున్నారని వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. వారి సమస్యలను నేరుగా, ఆయా సంఘాల నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే అందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త సుబ్బారావు, ఆర్.టి.ఐ మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి యల్లారావు, ఎంపీపీ ముడేల వెంకటేశ్వర రెడ్డి, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్మెర వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల పట్టణ కన్వీనర్ చింత రామారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గఫార్, వెన్నా శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకుడు కందులూరి శివయ్య, ఒడియ రాజుల సోదరులు, క్వారీ కార్మికులు,తదితర నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలు ఆపాలని ధర్నా



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట మునిసి పాలిటీ కార్యాలయం వద్ద నరసరావుపేట క్రిస్టియన్ పాలెం వాసులు శనివారం ధర్నా చేశారు. వైసీపీ నేతలు తమ స్థలం కబ్జా చేశారని క్రిస్టియన్ పాలెం వాసులు ఆరోపణ చేసారు.వైసిపి నేతల కబ్జా నుంచి తమ స్థలం విడిపించాలంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు క్రిస్టియన్ పాలెం లో స్థలం కబ్జా చేశారు ఆరోపించారు. ధర్నాకు తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట నియోజ కవర్గం ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మద్దతు తెలిపారు. ధర్నాలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతాయుత పదవిలో ఉండి భూ ఆక్ర మణలకు పాలు పడటం సరైన పద్ధతి కాదని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పలు పంటలు సాగు



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో సైంటిస్ట్ పెద్ద పేరయ్య ఫీల్డ్ లో 18 రకాల పంటలను ఏటీఎం మోడల్ లో ఏ గ్రేడ్ లో తొమ్మిది రకాల ప్రధాన పంటలు 15 రకాల జీవవైవిధ్య పంటలను వేయడం జరిగింది. ఈ పంటలను టిపిపి రమ్య, మెంటార్ నరసింహారావు, యూనిట్ ఇన్చార్జి నాగరాజులు పర్యవేక్షించి సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా టిపిపి రమ్య మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం ఎక్కువగా ఉందని దానిద్వారా భూమి సారవంతం కోల్పోవడంతో పాటు పర్యావరణం పాడవుతుందని తద్వారా మానవుని మునుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

## విద్యార్థినులకు బహుమతి అందజేత



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: రామకృష్ణ మిషన్ ను స్వామి వివేకానంద స్థాపించి 125 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భముగా రామకృష్ణ మఠం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి సౌజన్యంతో మాచర్ల నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలో జాగృతి పోటీలు నిర్వహించినట్లు గోవిం దరెడ్డి తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు అన్ని పాఠశాలలో బహుమతి ప్రధానం చేస్తునట్లు తెలిపారు. మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విధ్యార్థిను లకు బహుమతి ప్రధానం చేసి అనంతరం గోవిందరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థిని విధ్యార్థులలో విధ్యార్థి దశ నుండే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందిం చుకోవాలని ముఖ్యంగా స్వామి వివేకనంద సాహిత్యాన్ని బాగా చదివి ఆచరించే ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాచర్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హెచ్.యం షకినా, ఉపాధ్యాయులు రత్నం, ఆయెషా, సేవా సమితి సభ్యులు రిటైర్డు హెడ్ మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చినమాట నిలబెట్టుకున్న మంత్రి అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: ఇటీవల వైఎస్సార్సీపీ కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన రజక ఆత్మీయ సమావేశంలో దోబీ ఘాట్ లోని గంగమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి మూడు లక్షలు ఇస్తానని ప్రకటించారు. అలాగే ఆంధ్రప్ర దేశ్ రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షు డు పాతపాటి అంజి బాబు కూడా గంగ మ్మ తల్లి దేవాలయఅభివృద్ధికి రెండు లక్షల రూపాయలను ఇస్తానని ప్రకటిం చారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాలతో సత్తెనపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లం చర్ల సాంబశివరావు, పల్నాడు జిల్లా వాణి జ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ , సత్తెనపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షుడు సహారా మౌలాలి,ఘని,వల్లెం నరసింహారావు మరియు ఇతర వైసీపీ నాయకులు రజక పెద్దలకు చామర్తి చిన్న,బసవయ్య, కంటెపూడి సర్పంచ్ బేబ్బులి, ఉల్లంగుల ప్రసాదు, సాయి, సాంబయ్య,కొండా, నాసరయ్య, పాండు, నందిగం శ్రీను,తదితర పెద్దలకు మూడు లక్షల నగదును అందజేశారు. అలాగే గంగమ్మ తల్లి దేవాలయానికి అవసరమైన గ్రానైట్ ను అందజేస్తానని, ఇరిగేషన్ శాఖలో పనిచేసే గార్లపాటి భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివయ్య, శివరామయ్య,నాగార్జున,వెంకటేష్,భాను, రాఘవులు ,పిచ్చయ్య,భాస్కరరావు జి శ్రీను, పవన్, తిరుపతయ్య, అంజి తదితర రజక సోదరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత



నరసరావుపేట, మేజర్‌న్యూస్: రొంపిచర్ల తూర్పు బజారులో గత నెల 6న అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన పూర్వ విద్యార్థులకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యా ర్థులు ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదబాధితులైన పూర్వ విద్యా ర్థులు పంబా పుల్లాదాసు, పంబా మల్లికా ర్జున కుటుంబాలకు 16వేల రూపాయలు విలువ గల బియ్యం, నిత్యావసరఎ రుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ మాట్లాడుతూ తమ పాఠ శాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నా రు. ఇదే స్పూర్తితో పూర్వ విద్యార్థులు సేవాకార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలి పారు.అనంతరం వారికి బియ్యం, నిత్యా వసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సైదయ్య, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు పంబా వెంకట్, మందుల రవికుమార్, పిడెం హుస్సేన్, సరికొండ తిమ్మరాజు, పేరుబోయిన నాగే శ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర




నాదెండ్ల, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా పరిధిలోని నాదెండ్ల మండలం, జంగాల పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్ర మంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆధునిక డ్రోన్లతో ఎరువులు బస్తాలను తీసుకువెళ్లే విధానం, ప్రతి ఒక్కరికి ఆరోగ్య విధానం ద్వారా మందులు పంపిణీ చేసే విధానం, ఉజ్వల ఎల్పీజీ సిలిండర్స్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేశారు, అలాగే స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు ఆహార పదార్థాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.గర్భిణీలకు పౌష్టికా హారం అందిస్తున్న తీరును అడిగారు, స్థానిక అంగన్వాడి కార్యకర్తలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఏ విధంగా ప్రత్యామ్నా య చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. స్థానిక సచివాలయం సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నాదెండ్ల, ఎంపీడీవో నాదెండ్ల, మండల వైద్య ఆరో గ్య అధికారి,సిబ్బంది, రెవెన్యూ, సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



నరసరావుపేట, మేజర్‌న్యూస్: రొంపిచర్ల సమీపంలో వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు దాటుతున్న బైక్ ను ఢీకొన్న సంఘటన హైవే రోడ్డు పరిధిలో గల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద శనివారం జరిగింది. ఈ సంఘటనలో బైక్ మీద ఉన్న ఇరువురు వ్యక్తులలో ఒక్కరు మృతి చెందగా, మరోకరికి తీవ్ర గాయాలు అయినాయి. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో వడ్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన బోడె భ్రమరాంబ(62), గానుగపంట వెంకటేశ్వరరెడ్డి రొంపిచర్ల నుండి తమ స్వగ్రామానికి బైక్ మీద వెళ్ళుతున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో గల హైవే రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి మార్టూరు వైపుకు వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి వీరి బైక్ ను ఢీకొన్నది. ఈ సంఘటనలో బైక్ రోడ్డు పక్కన గల పొలాల్లోకి దూసుకుపోయి తిరగపడటంతో వారి ఇరువురికి తీవ్ర గాయాలు అయినాయి. సమాచారము తెలుసుకున్న ఎస్ ఐ కె.పి.రవీంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని వారిని చికిత్స నిమిత్తం నరసరావుపేటలో ఒక ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బోడె భ్రమరాంబ (62) మృతి చెందారు. అయితే తీవ్ర గాయాలు అయిన గానుగపంట వెంకటేశ్వరరెడ్డి కి సీరియస్ గా ఉన్న ట్లుగా తెలిసింది. ప్రమాదమునకు కారణమైన కారును, కారు డ్రైవర్ గోరంట్ల ప్రదీప్ కుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రవీంద్ర తెలిపారు.

## చినకాపు లక్ష్మి నారాయణను కలిసిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తం పట్నం గ్రామానికి చెందిన సీనియర్ పార్టీ నాయకులు చినకాపు లక్ష్మీనారాయణని శనివారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి మల్లెల రాజేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు పూర్తి సహకారం అందివ్వాలని కోరారు. చినకాపును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఎడిఇ రామయ్య

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: నేడు మాచర్ల పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఎడిఇ రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నాడు పట్టణంలోని మండాది రహదారి, ఎలెకె ఏరియా, నెహ్రునగర్, గుంటూరు రహదారిలో నూతన కరెంట్ పోల్స్, టవర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు పని చేసినప్పటికి పనులు పూర్తి కాలేదన్నారు. పనుల పూర్తి కానం దున ఆదివారం కూడ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి మిగిలిన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.



టెన్షన్ మొదలైంది. గెలుపే లక్ష్యంగా ఎన్నికల పోరు సాగించాలని భావిస్తున్న ప్రధాన పార్టీలు గెలిచే అభ్యర్థులనే రంగంలోకి దించాలన్న నిర్ణయానికి వైసిపి, టిడిపి వచ్చినట్లు తెలుస్తోంది.ఇందుకనుగుణంగా వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి అభ్యర్థులను మార్చుతున్నారు. కొందరి నియోజగకవర్గాలు మార్చుతున్నారు.ఇప్పటి వరకు నాతో సహా ఎవరికీ టిక్కెట్లు ప్రకటించలేదని ఎన్నికల సమయంలోనే టిక్కెట్లు ఇవ్వటం జరుగుతుందని చంద్రబాబు తేల్చి చెప్పటడంతోపాటుగా వైసిపి అనుసరిస్తున్న వ్యూహానికి అనుగుణంగా సరికొత్త వ్యూహాన్ని అమలు చేయాలని భావిస్తున్నాట్లుగా తెలుస్తోంది.దీంతో టిడిపిలో టిక్కెట్ల లొల్లి మళ్ళీ మొదటి కొచ్చినట్లుగా భావిస్తున్నారు. దీనికి తోడు టిడిపి,జనసేన కలిసి పోటీ చేయనున్న తరుణంలో జిల్లాలో ఏ సీటుకు జనసేన ఎసరు పెడుతుందోన్న ఆందోళన తెలుగు తమ్ముల్లలో మొదలైంది.దీంతో నియోజకవర్గాలలో ఎవరు ఉంటారో.. ఎవరు ఊడతారో భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

# వైసిపి, టిడిపిలలో.. ఉండేదెవరు..ఊడేదెవరు..?!

- -గెలుపే లక్ష్యంగా అభ్యర్ధుల కసరత్తు
- -ఒక్కొక్కరి పనితీరు ఆధారంగానే టిక్కెట్లు అన్న జగన్
- -సర్వేల ఆధారంగానే టిక్కెట్లు అంటోన్న చంద్రబాబు
- -వైసిపి ఎమ్మెల్యేలు.. టిడిపి ఇన్‌ఛార్జిలలో మొదలైన టెన్షన్
- -జిల్లాలో జనసేన ఏ సీటు కోరనుందోనన్న టెన్షన్
- -రెండు పార్టీలలో టిక్కెట్ల గుబులు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఎన్నికల యుద్ధంకు సన్నాహాలు మొదలయ్యాయి. వైసిపి అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన సైన్యంకు సంసిద్ధం చేశాడు. ఈ నాలుగున్నర ఏళ్ళు ఒక ఎత్తు..వచ్చే మూడు మాసాలు ఒక ఎత్తు అంటూనే వారు ఏం చేయాలో హితబోదచేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేలకు అస్త్రశస్త్రాలను అందించిన ముఖ్యమంత్రి రానున్న మూడు మాసాల్లో ఆ అస్త్రాలను ఏ విధంగా ఉపయోగించాలో ఉద్భోదించారు. వైనాట్ 175 అంటూనే వారిలో కాన్ఫిడెన్స్ పెంచారు. ఒక వైపు హిద్భోద చేస్తూనే మరో వైపు ప్రజా భీష్టం ఉన్న నేతలకే టిక్కెట్లు ఇస్తామని బాంబు పేల్చి..టిక్కెట్లు రాని వారికి వేరే అవకాశం కల్పిస్తానని ఆయింట్ మెంట్ పూసారు. అయితే , జగన్ ఏదైతే అంటారో అది చేస్తారన్న భావనతో ఎమ్మెల్యే ఎన్నికల రణ క్షేత్రంలోకి దూకేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా యుద్ధంలో ముందుకు కదలాలంటే అస్త్రాలతోపాటుగా సైనికులను కూడా సిద్ధం చేయాలి. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలలో ద్వితీయశ్రేణి నేతలు, కార్యకర్తలు అఅసంతృప్తిగా ఉన్న తరుణంలో వారికి ఏ తాయిలాలు ఇచ్చి యుద్ధ క్షేత్రంలోకి దించాలో మీరే ఆలోచించాలని కూడా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకు సూచించినట్లు సమాచారం అందుతోంది. ప్రత్యర్థులను ఎదుర్కోవాలంటే నియోజకవర్గాలలో అసమ్మతి ఉండకూడదని భావించిన జగన్ అలాంటి నియోజకవర్గాల సమస్యలను స్టీరింగ్ కమిటీకీ అప్ప జెప్పాలని నిర్ణయించినట్లు సమాచారం అందుతోంది.ముఖ్యంగా గురజాల, నర్సరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో నేతల మధ్య రగధ జరుగతోంది.ఇదిలావుండగా, ఇప్పటి వరకు అనేక సర్వేలు నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇంటిలిజన్స్ ఇచ్చిన సమాచారం, ఐ ప్యాక్ ఇచ్చిన సర్వే రిపోర్టును కూడా పరిగణలోకి తీసుకుని టిక్కెట్ల కేటాయింపు జరపాలని నిర్ణయించినట్లు సమాచారం అందుతోంది. ఈప్రకారంగా చూస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 17 నియోజకవర్గఆలు ఉంటే వాటిలో పల్నాడు జిల్లాలో ఏడు నియోజక వర్గాలు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే కొందరు ప్రజాబీష్టంలో వెనుకబడి ఉన్నట్లు నివేదికలో తేలినట్లు తెలుస్తోంది. గడపగడప లో వెనుక పడినా..అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందిన నేతలకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇక మూడు నియోజకవర్గాలలో నేతల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలను జిల్లా అధ్యక్షుడు, రీజినల్ నేతలు కలిసి మాట్లాడి అక్కడ అసంతృప్తులు లేకుండా చూడాలని ఆదేశించినట్లు తెలుస్తుంది.కాగా చిలకలూరిపేటకు సంబంధించి రాజేష్ నాయుడు ఇన్‌ఛార్జిగా నియమించిన విషయం విదజథహస్త్ర.,గురజాలలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తన ప్రయత్నాలను ముమ్మురం చేశారు. శనివారం మాచవరంలో జరిగిన బిసీ ఐక్యతా సదస్సులో గురజాల నుంచి పోటీ చేయడానికి తాను సిద్దంగా ఉన్నానని ప్రకటించడంతో కథ రసవత్తరంగా మారుతోంది. అదే విథంగా, అనేక నియోజకవర్గాలలోని గ్రామాలలో సైతం అక్కడక్కడ నేతల మధ్య అసంతృప్తి కనిపిస్తుంది. ప్రభుత్వంపై లేకపోయిన స్థానిక నాయకత్వం అసంతృప్తితో ఉన్నల్లు సర్వే నివేధికల ద్వార వెల్లడైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా త్వరలోనే అవి సమసి పోయే అవకాశం ఉందని భావిస్తున్నారు.

కాగా,నియోజకవర్గాలలో బలంగా ఉన్న వైసిపిని ఢీ కొట్టాలంటే అన్నీ పార్టీలు కలిసి పోటీ చేయాలని పొత్తులు కూడా పెట్టుకుంటున్నారని ఆమేరకు ఎంత మంది కలిసి వచ్చినా వైసిపిని ఢీ కొట్టలేరన్న సంకేతాన్ని కేడర్‌లో కలించాలని కూడా వైఎస్ జగన్మోహనరెడ్డి సూచించారు. ఈవిషయంలో ఎవరు ఏ పొరపాటు చేయవద్దని ఎన్నఇకల సమయానికి అందరు బలోపేతం కావాలని లేని పక్షంలో ఎవరికి టిక్టెడ్ల ఇస్తే గెలుస్తారో వారికే టిక్కెట్లు ఇస్తానని కుండ బద్దలు కొట్టడంతో ఎమ్మెల్యేలలో టెన్షన్ మొదలైంది.

**గెలిచే అభ్యర్థులకు టిక్కెట్లు : చంద్రబాబు**

టిడిపి కొందరికి టిక్కెట్లు ఖరారు చేసిందన్న ప్రాచారాన్ని ఎవరు నమ్మవద్దని, గెలిచే అభ్యర్థులకు టిక్కెట్లు ఇస్తానని చంద్రబాబు ప్రకటించారు. టిడిపి అధినేత చంద్రబాబు మళ్ళీ కొందరు ఆశా వహుల్లో ఆశలు చిగురించాయి. ఇటీవల పల్నాడులో యువగళంలో సభలలో నారా లోకేస్ ప్రకటించిన విధంగా కాకుండా టిడిపి మళ్ళీ పునరాలోచన చేస్తుందా అన్న భావన వ్యక్తమవుతోంది.పెదకూరపాడు సీట్ల విషయంలో తర్జన బర్జన పడుతోన్న నేపధ్యంలో నారాలోకేస్ సీట్ల ను కన్‌ఫాం చేస్తూ మీటింగులలో వ్యాఖ్యానించారు. అందరు కూడా పాత కాపులకే మళ్ళీ సీట్లు ఇవ్వనున్నారన్న భరోసాతో ఉన్నారు. అయితే గతంలో చంద్రబాబు పంద్యాలలో పర్యటించిన సందర్భంలోచంద్రబాబు వ్యాఖ్యలతో సీట్ల లొల్లి మళ్ళీ మొదటికి వచ్చినట్లుగా భావిస్తున్నారు. ఏది ఏమైనా సర్వేల ఆధారంగానే సీట్లు ఉంటాయిన చంద్రబాబు తేల్చి చెప్పిన నేపధ్యంలో టిడిపి ఇన్‌చార్జులలో మళ్ళీ గుబులు రేగుతోంది.

---

## సుప్రీంకోర్టు తీర్పుపై అభిప్రాయాలు

**అభివృద్ధి ఫలాలను అందిస్తాం'**

ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం. ఇది కేవలం చట్టపరమైన తీర్పు మాత్రమే కాదు, ఒక ఆశా కిరణం. 'ఇది ఉజ్వల భవితకు, బలమైన ఐక్య భారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం' ఇది ప్రతి భారతీయుడూ గర్వించే తీర్పు. 'జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం' మా పోరాటం కొనసాగుతుంది.

**- నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి**

**రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం**

సుప్రీం తీర్పు తర్వాత కూడా ఆర్టికల్ 370 శాశ్వతమైనదేనని ఎవరైనా చెప్తే.. వాళ్లు భారత రాజ్యాంగాన్ని, పార్లమెంట్‌ను అవమానించినట్లే, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 వేర్పాటువాదానికి దారితీసింది. అది తీవ్రవాదాన్ని ప్రోత్సాహించింది సరైన సమయంలో జమ్ముకశ్మీర్‌కి రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం, కశ్మీరీలకు న్యాయం చేసేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత భారీ స్థాయిలో దాడులు జరగలేదన్నారు. ఉరీ, పుల్వామా సెక్టార్లలో మారణహోమం సృష్టించిన వారిని.. వాళ్ల ఇంటికి వెళ్లి మరీ హతమార్చాం. ఇప్పుడు దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధాని ఉన్నారు

**- అమిత్ షా ,హోం శాఖ మంత్రి**

**కాశ్మీరీ వలసదారులకు న్యాయం జరిగింది.**

దశాబ్దాల అనంతరం కాశ్మీరీ వలసదారులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. కాశ్మీర్ చరిత్రలో అత్యంత దుర్మార్గుడైన పాలకుడి చేతిలో కనీవినీ ఎరుగని మారణకాండను ఎదుర్కొని, అరాచకాలు, అకృత్యాలు, నిర్బంధాలపాలై సర్వసం కోల్పోయి జన్మభూమి నుంచి వలస వచ్చిన కాశ్మీరీ శరణార్థుల జీవితాలకు భరోసా కల్పిస్తూ రాజ్యసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జమ్మూ, కాశ్మీర్ రిజర్వేషన్ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునఃవ్యవస్థీరణ బిల్లుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం

**- విజయసాయి రెడ్డి, వైఎస్సార్సీపీ సభ్యులు**

**కోర్టు తీర్పు నిరాశపరిచింది..**

**సుప్రీం తీర్పు విచారకరం..**

సుప్రీంకోర్టు తీర్పు దురదృష్టకరం.. దీనిపై జమ్మూ కశ్మీర్ ప్రజలు సంతోషంగా లేరు. మా ఆశలు అడియాశలయ్యాయి. **- గులాంనబీ ఆజాద్**

**ఇది మరణ శాసనమే..**

పార్లమెంట్‌లో రాజ్యాంగ విరుద్ధంగా తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు చట్టబద్ధమైందిగా ప్రకటించారు. ఇది జమ్మూకశ్మీర్‌కే కాకుండా భారతదేశం అనే భావనకే మరణ శిక్ష వంటింది. **- మెహబూబా ముఫ్తీ**

సుప్రీం కోర్టు తీర్పు నిరాశపరిచింది.. అయినా మేం నిరుత్సాహపడట్లేదు. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి బీజేపీకి దశాబ్దాలు పట్టింది. మేం సుదీర్ఘ పోరాటానికి సిద్ధమవుతున్నాం. **- ఒమర్ అబ్దుల్లా**

**ఐరాస తీర్మానాలకు విరుద్ధం**

ఆర్టికల్ 370 రద్దుపై భారత సుప్రీంకోర్టు తీర్పునకు ఎలాంటి చట్టబద్ధమైన విలువ లేదు. భారతప్రభుత్వ ఏకపక్ష చర్యను అంతర్జాతీయ చట్టాలు గుర్తించబోవు. ఐరాస తీర్మానాల ప్రకారం కశ్మీరీ ప్రజలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉన్నారు. ఆ హక్కును వారి నుంచి ఎవరూ విడదీయలేరు. **- పాకిస్థాన్**

**సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో సభ్యులు**

జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్

# తెలుగుదేశాన్ని ధీటుగా ఎదుర్కొంటా : మల్లెల రాజేష్‌నాయుడు




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ నుంచి పోటీచేసేది ఎవరైనా సరే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తాను ధీటుగా ఎదుర్కొంటానని చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ మల్లెల రాజేష్ నాయుడు సమాధానం ఇచ్చారు. పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన వైఎస్సార్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడు..ఈ సందర్భంగా మల్లెల రాజేష్ నాయుడు నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయాల్లోకి నేను కొత్తగా రాలేదు..మూడు తరాలుగా మా కుటుంబం రాజకీయాల్లోనే ఉంది.మా తాతయ్య మున్సిపల్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా, కొమ్మురవెల్లిపాడు సొసైటీ అధ్యక్షుడుగా పనిచేశారు. మా నాన్న కౌన్సిలర్ గా అత్యధిక మెజార్టీతో కలిసి సోమేపల్లి సాంబయ్య గారి కుడిభుజంగా వ్యవహరించారు. నేను ఇక్కడే పుట్టి పెరిగాను. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది.ప్రజా సమస్యలే కాదు, నాయకులు, కార్యకర్తల సమస్యలు కూడా నాకు తెలుసు.రాజకీయ పరంగా, సమాజీక పరంగా అందరి సమస్యలు పరిష్కారిస్తాను. ఏ కులాన్ని..ఏ మతాన్ని..ఏ వ్యక్తులను నేను తక్కువ చేయను.వందకు వందశాతం నేను ముఖ్యమంత్రి వద్దకు సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించి.. అందరి మన్నలను అందుకుంటాను. ఒక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటుచేసి 24గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటాను. ఎన్నికల కోసం నేను ఈ మాటలు చెప్పడం లేదు..దేవుడి దయతో ప్రజల ఆశీర్వదంతో నేను ఘనవిజయం సాధిస్తాననే నమ్మకం నాకు ఉంది.రానున్న 5ఏళ్ల పాటు చిరకాలం గుర్తుండి పోయే సుపరిపాలన అందిస్తాను. పార్టీ నాయకులు, కార్యకర్తలు మనకు అన్ని కులాల మద్దతు ఉంది.. అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని ఎన్నికలకు ఆషామాషిగా వెళ్లకూడదు. 5 సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వం మారితే రాష్ట్రానికి ప్రజలకు మంచిది కాదు. కరోనా కాలంలో చిలకలూరిపేట ప్రాంత ప్రజలకు సేవాభావం తో నేను మంత్రి విడదల రజిని గారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాము. అంతేకాదు..నాలుగున్న సంవత్సరాలపాటు మేము, మా ప్రభుత్వం ప్రజల్లోనే ఉంది. ప్రజల కోసమే పనిచేసింది. ఇక ముందు కూడా అదేవిధంగా 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తాను. ప్రతిపక్షనేతలు జనసేన, టీడీపీ కూటమి అంటూ ప్రజలను మోసం చేసేందుకు బయలుదేరారు. ప్రతిపక్షనేత మాజీ మంత్రి ఏనాడు అయిన ప్రజల్లోకి వచ్చాడా.. మూడు సంవత్సరాలు పాటు ఆయనను నమ్ముకున్న వారిని కూడా పలకరించిన పాపాన పోలేదు.కరోనా సమయంలో నిలువున అందరిని వదిలేసి..కుటుంబంతో హైదరాబాద్ వెళ్లి దాక్కున్నాడు. తెలుగుదేశం హాయాంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో అందరికి తెలుసు.ఆ ఇబ్బందులన్ని వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలి. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎదురైయే ఇబ్బందులను తెలియజేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. లక్షలాది మంది పేద ప్రజల తలరాతలను మార్చింది. ఇవన్ని ప్రజలకు తెలియజేయాలి.సీఎం రిలీఫ్ ఫండ్ వీలైనంత త్వరగా అందజేసేందుకు కృషిచేస్తాను. నేను ఎటువంటి ఆశతో రాజకీయాల్లోకి రాలేదు..కేవలం ప్రజలకు సేవచేయాలనే కాంక్షతోనే నేను రాజకీయాల్లో కొనసాగుతున్నాను..ప్రతిపక్ష నాయకులు ప్రచారం చేయడానికి ఒక టీమ్‌ను పెట్టుకుని.. టీ కోట్ల దగ్గర నుంచి దుష్ప్రచారం చేస్తున్నారు.ప్రతిపక్ష నేత అధికారం లో ఉన్న సమయంలో జరిగిన కుంభకోణాలు ఎందుకు ప్రచారం చేయరు.స్పైసెస్ పార్కులో స్థానికులకు మీరు ఏ ఒక్కరికైనా అవకాశం కల్పించారా..?ఆటో నగర్ మూడు సార్లు డిడి కట్టించుకోని కార్మికులను ఏ విధంగా మోసం చేశారో అందరికి తెలుసు.వైసీపీ నాయకులు కార్యకర్తలు ఓటరు జాబితాలపై ప్రత్యేక దృష్టిసారించాలి.దొంగ ఓట్లను గుర్తించి వాటిని తొలగించేందుకు కృషిచేయాలి.

ముందుగా మల్లెల రాజేష్‌నాయుడు, ప్రజా ప్రతినిధులతో కలిసి దివంగత నేత వైయస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, సుధారాణి, ఎంపీపీ దేవినేని శంకరరావు, ఝాన్సీ సాగర్, తలతోటి రాణి రత్తయ్య, మూడు మండలాల వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, గంటా శంకరరావు, మద్దూరి కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని, పట్టణ పార్టీ క్లస్టర్ వన్ అధ్యక్షులు పటాన్ తలహాఖాన్, నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, జట్టిబోయిన బొల్లయ్య, చేరెడ్డి వెంకట్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు అల్లాడి రవికుమార్, రాచమట్టి చింతారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, వివిధ హెూదాల్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకం-పేదల పాలిట వరం

### ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు ఉచితంగా వైద్యం అందజేస్తున్నారని,ఈ పథకం పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఈనెల 18వ తేదీ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా లిమెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమంలి ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈరోజు క్రోసూరు లో ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సుమారు 2400కు పైగా వ్యాధులకు ఆరోగ్యశ్రీ అందించడం జరుగుతుందని, సంవత్సరానికి వెయ్యి రూపాయల నుండి 25 లక్ష రూపాయల వరకు ఖర్చు అయిన వైద్యం పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామచంద్ర ప్రసాద్‌ను కలిసిన రాజేష్‌నాయుడు, విడుదల గోపీనాథ్



నాదెండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్ ఛార్జి మల్లెల రాజేష్‌నాయుడు, విశ్రాంత విఆర్ఓ తోట రామ చంద్ర ప్రసాద్‌ని పట్టణంలోని ఆయన నివాస గృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రప్రసాద్ రాజేష్‌నాయుడుకు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు వైకాపా ప్రభుత్వానికి సమాధి కట్టడం ఖాయం: ప్రత్తిపాటి



నాదెండ్ల మేజర్‌న్యూస్: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టడం, తెలుగు దేశం - జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రజలందర్నీ తన రాక్షస పాలనతో వేధించుకుని తిన్న జగన్ రెడ్డి ఎట్టిపరిస్థితుల్లో ఓటమిని తప్పించుకునే ప్రసక్తి లేనేలేదన్నారు. ఎన్నికలు ఇప్పుడు వస్తే ఇప్పుడే జగన్‌రెడ్డిని సాగనంపేందుకు జనం ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. శనివారం విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తెదేపా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల సమావేశంలో యువగళం ఆర్థిక వనరుల కమిటీ కన్వీనర్‌గా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు పాత్రికేయులతో మాట్లాడారు ఆన్ అనంతరం. యువగళం నవశకం పేరిట ఈ నెల 20న విశాఖలో జరగనున్న ముగింపు సభ ఏర్పాట్లపై చర్చించారు. యువగళం ముగింపు సభకు సంబంధించి తెలుగుదేశం పార్టీ మొత్తం 14 కమిటీలను ఏర్పాటు చేసింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి. లోకేష్ పాదయాత్ర ముగింపు సభ నుంచే అందుకు పూర్తిస్థాయి కౌంట్‌డౌన్ ప్రారంభం అవుతుందన్నారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సుదీర్ఘంగా సాగిన యువగళం పాదయాత్రకు వచ్చిన స్పందన జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనపై ఎంత వ్యతిరేకత ఉందో, ప్రజలు ఎంతగా విసిగి వేసారిపోయారో ఎప్పుడో స్పష్టం చేశాయని తెలిపారు. అది గమనించే జగన్‌ప్రభుత్వం, పోలీసులు లోకేష్ పాదయాత్ర ఎలాగైనా అడ్డుకోవాలని చేయని ప్రయత్నం లేదని మండిపడ్డారు. ఆ అడ్డంకులన్నీ దాటుకుంటూ పార్టీ విజయానికి బాటలు పరుచుకుంటూ తన యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన లోకేష్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. 3131 కిలోమీటర్ల మేర సాగిన యువగళం పాదయాత్ర భవిష్యత్ రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోతుందన్నారు. యాత్ర పొడవునా కోట్లాదిమంది ప్రజల కష్టాలు, కన్నీళ్లు వింటూ ముందుకు సాగిన లోకేష్ వారందరికీ గొంతుకై నిలిచే ప్రయత్నం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరిలో కొత్త ఉత్సాహం నింపుతూ, సాధారణ ఎన్నికల సమరానికి అందర్నీ సన్నద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు వున్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్‌ను కలిసిన గూడూరు ఎమెల్యే వరప్రసాద్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: గుడూరు శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్, శనివారం మర్యాద పూర్వకంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ గేరాలింకన్, మాజీ కౌన్సిలర్ నిడమానూరి హనుమంతరావు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని గెలిపించుకొని మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వైసీపీ విజయానికి రాష్ట్ర ప్రజలు పట్టం కడతారని ప్రతి నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలతో కలిసి మమేకమై జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీ ఏమైందన్న జనసేన

పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లపై ప్రభుత్వం మొండి వైఖరి తక్షణమే విడనాడాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్,జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా తెలియచేసారు. మండలంలో పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాలు తాళాలు పగుల గొట్టడం సరైన పద్ధతి కాదని,ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లకు పొరుగు రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని హామీ ఇచ్చి ఈ రోజున వారిని ఇబ్బంది పెట్టడం మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. అంగన్వాడీ కార్యకర్తలు నామ మాత్రపు వేతనాలకే పని చేస్తున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటీని వీరికి వర్తింప చేసి నెలకు రూ.26 వేల వేతనాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బయ్యావరపు రమేష్, బేతంచర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరావు, కంభంపాటి ముక్కంటి,బేతంచర్ల నాగేశ్వరరావు,జెస్సి, కొమిరిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

